మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 2 జూలై 2024 పేజీలు 8

# ప్రజావాణిలో రైతు ఆత్మహత్యాయత్నం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలెక్టరేట్ లోని ప్రజావాణిలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జోగులాంట గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. అల్లంపూర్ నియోజకవర్గం, అయిజ మండలం, గుడిదొడ్డి గ్రామంలో రైతు పరశురాముడుకు చెందిన సర్వే నంబర్ 321లో 5ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ విషయాన్ని ఐజా తహసీల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు పలు సందర్భాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో ఇవాళ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి ముందు రైతు పరశురాముడు తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే అడ్డుకున్నారు.

## జులై 1 నుండి ఆగస్ట్ 31 వరకు

# స్టాఫ్ డయేరియా కార్యక్రమం

- వన మహోత్సవంలో విస్తృతంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి
- వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జులై 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలో 'స్టాఫ్ డయేరియా" కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చిన్నారుల్లో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల వారిలో డయేరియా మరణాలు జరుగకుండా ఉద్దేశంతో రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నుండి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యా శాఖ, మున్సిపాలిటీ లు,గ్రామీణ నీటి పారుదల శాఖ,పంచాయతీ శాఖలు టాస్క్ పోర్స్ కమిటీ గా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. 5సంవత్సరంలోపు చిన్నారులకు ఇంటింటి ద్వారా ఓ.అర్.ఎస్. ప్యాకెట్ లు,జింక్ ట్యాబ్లెట్‌లు పంపిణీతో పాటు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని విద్యా శాఖ అధికారులకు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ శాఖ, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పాగింగ్,నీటి ట్యాంకు లను పరిశుభ్రం చేయడం, వాటర్ లీకేజీ లను అరికట్టి సురక్షిత త్రాగు నీటిని అందించాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల వలన పాత,శిధిల,మట్టి భవనాలు ఉంటే గోడలు కూలి ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా లక్ష్యం మేరకు ఆయా శాఖలు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.మండల ప్రత్యేకఅధికారులు మండలంలో పర్యటించి వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించాలని, ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యం మేరకు నాటేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన మొదటి, రెండవ దశలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు మిగిలినవి ఆయా మండలంలకు నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు పూర్తి చేసిన పనులు ఎం.బి.రికార్డు చేయాలని, ఎం.బి.రికార్డు ఆధారంగా చెల్లింపులు చేయాలని ఆదేశించారు. రూర్బన్ కింద కొనసాగుతున్న పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. మహిళా శక్తి ద్వారా మహిళా స్వయం సంఘాల మహిళలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు 14 రకాల కార్యక్రమాలు జిల్లాకు లక్ష్యం కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్‌లు, సోలార్ ప్లాంట్, వ్యర్థ పదార్థాల నిర్వహణ,కుట్టు మిషన్ యూనిట్ లు, పాలిచ్చే జంతువులు,పౌల్ట్రీ తదితర యూనిట్‌లు మండలం వారీగా లక్ష్యం కేటాయింపు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అమలుకు ఎం.ఎస్.ఓలు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.ఎం. ప్రజావాణి 41,ప్రజా వాణి కార్యక్రమంలో 98 దరఖాస్తులు పెండింగ్ ఆయా శాఖల వారీగా పెండింగ్ లో నున్నట్లు, వాటిని సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,డి.అర్. ఓ కె.వి.వి. రవి కుమార్,జడ్.పి.సి. ఈ. ఓ రాఘవేంద్ర రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని

# అన్ని విధాల ఆదుకుంటాం

- దహన సంస్కారాలకు 20వేల సహాయం
- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** వనపట్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి కట్టెమిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం విషాదకరమైన సంఘ టన అని మృతుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుం టామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు సంఘటన విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ నుండి హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు గొడుగు భాస్కర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఆయన మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తిమ్మాజీపేట సంఘటన మరువకముందే వనపట్ల గ్రామంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దారుణమని విధి వైపరీత్యంలో తప్పించుకోలేమన్నారు. మృతుల దహన సంస్కారానికి 20వేల రూపాయల ఆర్థిక సాయం సొంతంగా అందించడం జరుగుతుందని ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో చర్చించామని మృతదేహానికి నాలుగు లక్షల రూపాయల పరిహారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారిని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. గ్రామాలలో అనేక ఇల్లు నేలమట్టానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెంటనే గుర్తించి గ్రామాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో

# నిబంధనలు తప్పకుండా పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లే అవుట్ కమిటీ సమావేశమై కమిటీ ముందుకు వచ్చిన లేఔట్ల పై చర్చించారు. లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్ఠంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీ లో ఉన్న మున్సిపల్ శాఖతో పాటు, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్ ను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంభంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజు కమిటీ ముందుకు నాలుగు లేఅవుట్ ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఇరిగేషన్ అధికారి, లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. సరైన సమయానికి సిబ్బంది వైద్యులు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అవసరమయ్యే మందులు ఇతర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.

# ఇకపై ఫోన్ పే, గూగుల్ పేలలో కరెంటు బిల్లులు కట్టరాదు

- రాజాపూర్ విద్యుత్ ఏఈ సుజాత

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్పీడీసీఎల్ కీలక రిక్వెస్ట్ చేసిందని.. ఇకపై కరెంట్ బిల్లులు టీజీఎస్పీడీసీఎల్ వెబ్సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ లలో మాత్రమే చెల్లించాలని రాజాపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ సుజాత సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం, సర్వీస్ ప్రొవైడర్లు అనగా, ఫోన్ పే, గూగుల్ పే, అమెజాన్ పే, పేటీఎం బ్యాంకులు జూలై 1 నుంచి టీజీఎస్పీడీసీఎల్ కు సంబందించిన విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని ఆమె తెలిపారు. వినియోగదారులందరూ దయచేసి టీజీఎస్పీడీసీఎల్ వెబ్సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా నెలవారీ కరెంట్ బిల్లు చెల్లింపులను చేయవలసిందిగా ఆమె కోరారు. గతంలో ఈ విద్యుత్ బిల్లులు గ్రామాల్లోని కరెంట్ ఆఫీస్ కి వెళ్లి చెల్లించేవారని, తర్వాత ఈ–సేవ, మీ–సేవలు అందుబాటులోకి వచ్చాక.. ఆన్ లైన్ సెంటర్లకు వెళ్లి చెల్లించడం మొదలు పెట్టారన్నారు. టెక్నాలజీ మరింత పెరిగాక ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు అందుబాటులోకి వచ్చాయని, ఇప్పుడు విద్యుత్ బిల్లులు సహా ఇతర బిల్లులు ఇంటి వద్ద నుంచే చెల్లించే సదుపాయం ఉందన్నారు. ఇటీవల సవరించిన ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని దీంతో ఇప్పటినుంచి విద్యుత్ బిల్లులు కేవలం విద్యుత్ శాఖ కు చెందిన యాప్‌ల ద్వారా లేదా నేరుగా విద్యుత్ శాఖకు చెందిన ఆఫీస్ ల వద్ద మాత్రమే చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ సుజాత కోరారు.

# పరిశ్రమలకు అనుమతులను సకాలంలో అందించాలి

**- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం లో సకాలం లో అందజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో టి.జి. ఐ పాస్ ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు కావల్సిన అనుమతులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 4 పరిశ్రమలకు,విద్యుత్ శాఖ ద్వారా 1,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ 1, బాయిలర్స్ శాఖ1, పరిశ్రమలకు అనుమతులు నిర్దేశిత సమయం లోగా మంజూరు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో టి.ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన సేవా రంగం లో 15 యూనిట్లకు 50 లక్షల 81 వేల 178 రూ. ల పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్.సి లకు రెండు యూనిట్ లు ఒక ట్రాక్టర్ ,మినీ గూడ్స్ ట్రాలీ ఒక యూనిట్ కు 4 లక్షల 4 వేల 500 రూ.లు ఇద్దరు పురుషులకు, ఎస్.టి.లకు 7 కార్లకు ,ట్రాక్టర్ ట్రాలీ లు రెండు, మినీ క్యారియర్స్ 4 యూనిట్లకు 9 మంది మహిళలకు,4 గురు పురుషులకు పెట్టుబడి రాయితీ మంజూరు చేశారు. మహిళలకు యూనిట్ కాస్ట్ లో 45 శాతం,పురుషులకు 35 శాతం పెట్టుబడి రాయితీని కమిటీ లో మంజూరు చేశారు. అదే విధంగా వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా ఇండస్ట్రియల్ పార్క్ లలో,పరిశ్రమలలో మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలేపల్లి సెజ్ లో పరిశ్రమలకు అవసరమైన నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పోలే పల్లి సెజ్ చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ వెంటనే నిర్మాణం చేయాలని ఆదేశించారు. సెజ్ లోని పరిశ్రమల ద్వారా పారిశ్రామిక వ్యర్థాల ను బయటికి రాకుండా శుద్ధి కరణ ప్లాంట్ కు తరలించాలని ,ఇందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబూ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కల్వ భాస్కర్,టి.ఎస్. ఐ. ఐ. సి మేనేజర్ విజయ్ కుమార్,భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రాజేందర్ కుమార్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్,జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి,విద్యుత్ శాఖ డి. ఈ. చంద్ర మౌళి,టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి శేఖర్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్,ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.హరినాథ్ రెడ్డి,కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ సహాయ ఇంజినీర్ కె.సాయి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లకు పెంచిన పెన్షన్స్‌తో మీరెప్పుడు వస్తారు రేవంత్ అన్నా

**- సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ - గవినోళ్ళ శ్రీనివాస్**



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటయ్యి నెల రోజులు కూడా కాక మునుపే పెంచిన పెన్షన్ డబ్బులు పట్టుకొని పేదల ఇళ్లకు స్వయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లి ఇచ్చారు. మరి తెలంగాణ లో పెంచిన పెన్షన్ డబ్బులు తీసుకొని మీరెప్పుడు మా ఇంటికి ఎప్పుడు వస్తున్నారు. అని యావత్తు తెలంగాణ ప్రజలు ఆశగా ఎదురు చేస్తున్నారు. అదే విధంగా మహిళలకు 2500 రూపాయలు కూడా ఎప్పుడు యిస్తారు అని ఎదురు చూస్తున్నారు. మీరిచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు. కానీ మీరేమో హామీలు అమలు చేయకుండా ఏ ఊరు పోతే ఆ ఊరు దేవుని మీద ఒట్టు పెట్టడు, కెసిఆర్ ని, బి.ఆర్.యస్ పార్టీ ని తిట్టుడు తప్ప ఏమి లేదు, ఇది మంచి పద్ధతి కాదు కాబట్టి తెలంగాణ లో కూడా పెంచిన పెన్షన్ లు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి యివ్వాలి రుణమాఫీ అందరికి చెయ్యాలి, రైతు బందు ఇంత వరకు ఇవ్వలేదు, నిబంధనల పేరు చెప్పి రైతు బందు ఈ పంటకు ఇవ్వకుండా ముంచాలి అనుకుంటే రాష్ట్రము లో రైతులు మిమ్మల్ని ఎక్కడ అంటే అక్కడ అడ్డుకోవడం ఖాయం, ఈ పాటికే రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి. కానీ ఇవ్వలేదు, వెంటనే కాంగ్రెస్ పార్టీ గా మీరు యిచ్చిన హామీలు తెలంగాణ ముఖ్య మంత్రిగా వెంటనే అమలు చెయ్యాలని లేఖలో పేర్కొన్నారు.

## భూమి కబ్జాపై తాహసిల్దార్‌కు ఫిర్యాదు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సర్వే నెంబర్ 99 లో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని సోమవారం పట్టణానికి చెందిన నేరటి మల్లేష్, తహసిల్దార్ ఇబ్రహీంకు ఫిర్యాదు చేశాడు. కబ్జాదారులు తహసిల్దార్ కార్యాలయం నుండి అక్రమంగా ప్రొసీడింగ్స్ పొందడం జరిగిందని తహసిల్దార్‌కు వివరించారు, కబ్జాకు గురైన స్థలంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మల్లేష్ తాహసిల్దార్ ను కోరారు, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వెనుకాల ఆర్టీవో ఆఫీస్‌కు కేటాయించిన స్థలానికి అనుసరించి ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి 120 గజాల చొప్పున ఇతరులకు విక్రయించినట్లు మల్లేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మల్లేష్ కోరారు.

## సాధన స్టడీ హాల్‌ను ప్రారంభించిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా ఎస్బిఐ బ్యాంకు పైన నూతనంగా ఏర్పాటు చేసిన స్టడీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ స్టడీ హాల్ నిరుద్యోగ యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, నిరుద్యోగ యువత ఒక లక్ష్య సాధన తో సాధన చేస్తే అనుకున్నది సాధించవచ్చన్నారు, స్టడీ హాల్ డైరెక్టర్ నవీన్ కుమార్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ అధ్యక్షుడు వట్టిపు కిషోర్, పూరి రమేష్, మేకల శీనువాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, నాగరాజు, కృష్ణ ,నరేందర్ ,యాదయ్య, భీమయ్య ,ఖాజా ఉన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 19 అతిథి అధ్యాపకుల నియామకానికి కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అరబిక్ -1, ఇంగ్లీష్-3, సంస్కృతం-1, ఉర్దూ-1, కామర్స్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-5, స్టాటిస్టిక్స్-1, బయోటెక్నాలజీ-1, మైక్రో బయాలజీ-1, జువాలజీ-2, ఎకనామిక్స్ (ఉర్దూ మీడియం)-1, పొలిటికల్ సైన్స్ (ఉర్దూ మీడియం)-1, సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. వీటి భర్తీకి సంబంధిత సబ్జెక్టు పీజీలో 55% జనరల్, 50% ఎస్ టి, ఎస్ సి, అభ్యర్థులకు, పీహెచ్డీ, నెట్, సెట్, వంటి అదనపు అర్హతలు గల వారికి ప్రాధాన్యత గలదు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ ఈ నెల మూడవ తేదీ వరకు కళాశాలలో సాయంత్రం ఐదు గంటల లోపు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎన్సిడి టీమ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్దప్ప లకు ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు, జిల్లా ఎన్సిడి టీం డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన సొంతవారే చెయ్యి అందించని వేల అన్ని తామై వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మన కోసం అహర్నిశలు శ్రమిస్తు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు డాక్టర్లు సేవ చేస్తున్నారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్న అందరూ వైద్యాధికారులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీడియం రామాంజనేయులు, జిల్లా ఇన్సిడి కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బుల్ పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు సహకరించాలి : ఎస్పీ జానకి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈనెల ఒకటి నుండి ఆపరేషన్ ముస్కాన్-10ను చేపడుతున్నామని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ డి.జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 ఈనెల 31 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయలలో బాల కార్మికుల విముక్తి కోసం దాడులు నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ప్రత్యేక బృందాలతో బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పిస్తామన్నారు. బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 లేదా 1098, జిల్లా పోలీస్ కంట్రోల్ 8712659360 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్య యుడిగా విధులు నిర్వహిస్తు బదిలీ పై కున్ని పాఠశాల కు వెళ్తున్న సందర్భంగా నల్లే శివరాజ్ కు సోమవారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలలో 8 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా ఉంటూ పిల్లలను శ్రద్ధగా చదివించి, సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆక్యుపంచర్ థెరపీ క్లినిక్‌లో వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ , ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్. కె . సిద్దప్ప ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, నరసయ్య హెల్త్ అసిస్టెంట్, భీమ్ నగర్ గద్వాల లో షేక్ భాషా నిర్వహిస్తున్న ఆక్యుపంచర్ థెరపీ క్లినిక్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ. షేక్ బాషా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ నుండి గద్వాలకు వచ్చి భీమ్ నగర్ లో అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్నాడు. ఈ క్లినిక్ లో అన్ని రకాల వ్యాధులకు ఆక్యుపంచర్ థెరపీ ద్వారా చికిత్స నిర్వహిస్తున్నాడు. ఈ ఆక్యుపంచర్ థెరపీ క్లినిక్ , తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010, రూల్స్ -2011 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. కాబట్టి జిల్లా అధికారులు షేక్ బాషాని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రకారం క్లినిక్ ని రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. లేనిచో ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు చట్టరీత్యా తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా బిల్డింగ్ యజమానికి కూడా అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహించుటకు పర్మిషన్ ఇవ్వరాదని ఇచ్చినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో టాస్క్ ఫోర్స్, పోలీసులు బృందంతో సంయుక్తంగా దాడులు నిర్వహించి గజ్జి రాకేష్ తండ్రి దేవప్ప కు చెందిన కిరణా షాప్ లో సుమారు రూ 9335 విలువ గల ప్రభుత్వ నిషేధిత, అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచార మేరకు సోమవారం దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకుని స్టేషన్ తరలించి ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నవీద్ తెలిపారు.

## అంబార్ జర్దా, గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణంలో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఈ గురు స్వామికి చెందిన కిరాణం షాపులో 5390/-రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించి గురుస్వామి పై కేసు నమోదు చేయడం జరిగిందని యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 జూలై 2024

## సివిల్స్ అభ్యర్థులకు 10 నెలల ఉచిత శిక్షణ

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ 10 నెలల ఉచిత శిక్షణకు, ఉమ్మడి జిల్లా నందు గల %ూజ, ూ, దీజ% మరియు మైనారిటీ అభ్యర్థులు వెబ్ సైటు %ష్ట్రజూ:៑/ఠర్బుఎఎఔతీఎ్రీవ.ఎశీ.ఱఅ% నందు తేది:10.07.2024 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ కాడం శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ నందు తేది: 21.07.2024 న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందని, అదే విధంగా ప్రవేశ పరీక్ష పేపర్ కేవలం ఇంగ్లీష్ మీడియం లో మాత్రమే 300 మార్కులకు (నెగెటివ్ మార్కింగ్ పద్ధతి) నిర్వహిస్తారని, అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతి అనగా %ూజ% లకు 75%, %ూ% లకు 10% మరియు %దీజ% లకు 15% ప్రకారంగా ఎంపిక చేస్తారని, మొత్తంగా అమ్మాయిలకు 33.33% సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు %ూజ% స్టడీ సర్కిల్, బంజారా హిల్స్ నందు 10 నెలల పాటు సివిల్స్ %జ-ూ% శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు నోటిఫికేషన్ ను వెబ్సైటు నందు %ష్ట్రజూ:៑/ఠర్బుఎఎఔతీఎ్రీవ.ఎశీ.ఱఅ% చూడగలరు. ఇతర వివరాలకు 040 23546552, 9885929862 మరియు 8977340006 నెంబరును సంప్రదించగలరని ఆయన ఈ ప్రకటన లో తెలిపారు.

## ధన్వాడ తహసీల్దార్ కార్యాలయం కు కీర్తి శేషులు చిట్టెం నర్సి రెడ్డి పేరు పెట్టాలి : కంధురి శ్రీనివాస్ రెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ కు కీర్తిశేషులు చిట్టెం నర్సిరెడ్డి మాజీ యం ల్ ఏ పేరు పెట్టాలని ధన్వాడ తాసిల్దార్ కి నర్సిరెడ్డి అభిమానులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అయితే ధన్వాడకు చిట్టెం నర్సిరెడ్డి ఎంతో కష్టపడి మండలం సాధించినారు ఎంపీడీవో ఆఫీస్ కు ఆయన పేరు పెట్టడం జరిగింది. అదేవిధంగా నూతన ఎమ్మార్వో ఆఫీస్ కూడా కీర్తిశేషులు చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో కందూర్ శ్రీనివాస్ రెడ్డి ఎర్రజెండా రాజు ఎక్స్ వర్డ్ నెంబర్ అలుగుమిది కొండప్ప బొడ్రాయి పొటేలప్ప కురువ ఆశప్ప, పాతపల్లి రాజేష్ ముదిరాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని తెలంగాణ స్టేట్ ప్రైవే ట్ నర్సింగ్ హెూం స్టాఫ్ నర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాబూ మియా అన్నారు. మఖ్తల్ పట్టణంలోని అతిథి గృహంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి తోపాటు ఇతర వైద్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రజల శారీరక సమస్యలను నయం చేసే వైద్యులు దైవంతో సమానమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారని అన్నారు. ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బి.పిన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న పురస్కారం అందుకున్నారని, ఆయన జయంతి, వర్ధంతి జులై ఒకటి నే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రాణేశ్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ రాజేశ్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జడ్పీటీసీ మరియు ఎంపీటీసీల వీడ్కోలు కార్యక్రమం : ఎంపీడీఓ ఎస్. సాయి ప్రకాష్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ ధన్వాడ కార్యాలయమునందు నేడు ఉదయం 11.గం.లకు సమావేశం ఏర్పాటు చేయనైనది. ఎంపీటీసీ ల మరియు జడ్పిటీసీల పదవి కాలము ముగుస్తునందున వారికి సన్మాన కార్యక్రమంఏర్పాటు చెయనైనది. కావున అందరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు మరియు పంచాయితిసెక్రెటరీలు పాల్గొనగలరని ఎంపిడిఓ ఎస్.సాయి ప్రకాష్ తెలిపారు.

# రండి మా కళాశాలలో చేరండి

### - ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపకుల ప్రచారం
### - సౌకర్యాలు మెరుగైన బోధనపై కరపత్రాల పంపిణీ - కళాశాలకు న్యాక్ గుర్తింపు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** డిగ్రీలో ప్రవేశానికి అడ్మిషన్ల ప్రారంభం కావడంతో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్,సోమవారం అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. కళాశాలలో సౌకర్యాలు మెరుగైన బోధనపై కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి నేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థుల వివరాలు సేకరించి నేరుగా వారితో మాట్లాడి ప్రత్యేకతలను వివరిస్తున్నారు. గత వారం రోజులుగా కళాశాల లో సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల లో సౌకర్యాలు, అత్యున్నత ప్రమాణాలతో పర్యావరణ, పరిపాలన, శక్తి నిర్వహణ విభాగాల్లో 2020లో ఐఎస్ఓ గుర్తింపు పొందిన ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెరుగైన విద్యా ప్రమాణాలు పాటించే కళాశాలలకిచ్చే ఐఎస్ఓ గుర్తింపు విధానాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరిస్తున్నారు ఏటా జాతీయస్థాయిలో ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన హెచ్ వై ఎం సంస్థ, అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ అక్రిడిటేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అందించిన ఐ ఎస్ ఓ గుర్తింపును ప్రత్యేకంగా పేర్కొంటున్నారు. ఐఐఎం కలకత్తా వారు 2023లో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో నీ విద్యార్థులకు మూడు రోజులు డిజిటల్ మార్కెటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ పొందిన ఏకైక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగా, కేంద్ర ప్రభుత్వం (నేషనల్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ అవేర్నెస్ మిషన్) ఆజాదిక అమృత్ మహెూత్సవంలో భాగంగా ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు 2024లో ప్రశంసా పత్రాన్ని సమర్పించారు. ఆధునిక సౌకర్యాలు, మెరుగైన బోధన, న్యాక్ గుర్తింపు తో పాటు ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బోధన తీరు, సౌకర్యాలపై కరపత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఐఏఎస్ ఐపీఎస్ నిపుణులతో క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తూ, అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఉందంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కోర్సులు, కళాశాల భవనంలో ఉండే మౌలిక వసతులు, గదులు, ఫర్నిచర్ వివరాలు, డిజిటల్ తరగతి గదులు, ల్యాబ్లు, గ్రంథాలయం, టి.ఎస్.కె.సి, క్రీడా మైదానం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా బోధన, మన టీవీ ద్వారా ప్రత్యక్ష పరోక్ష బోధనల తీరు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు కళాశాలలో ఈ డిజిటల్ విధానం (బయోమెట్రిక్ అధ్యాపకులు, విద్యార్థులకు అమలు), ఆన్లైన్ చెల్లింపులు బ్యాంకు లావాదేవీలు, (నగదు బదిలీల నిర్వహణ), ఎన్ఎస్ఎస్, ఎన్సిసిసి, యూనిట్స్ కూడా కలవు, కళాశాలలో వ్యాయామశాల, నాలుగు డిజిటల్ క్లాస్ రూమ్లు, నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీ సౌకర్యాలు ఉన్నాయి. డిగ్రీలో అడ్మిషన్ల కోసం ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నాం బిఏ, బీకాం, బీఎస్సీ, కోర్సులను బకెట్ విధానంలో ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు మీడియంలో ఉన్నాయి. చివరగా దోస్తు మూడవ విడతలో ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమైంది అడ్మిషన్లకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఉచిత సేవలు అందిస్తున్నాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కరపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మాగనూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన యస్‌పి



**మాగనూరు మేజర్‌న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపియస్ మాగనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంత గా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టియస్ కాపీస్ ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక బార్డర్ లో ఉన్నందున న దొంగతనాలు జరిగే అవకాశం ముందును నిరంతరం నిగా ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాలు తనిఖీలలో సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల పైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ, యం.డి అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### - నల్లమల ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అచ్చంపేట నియోజకవర్గంలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యపై సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాలు పాలకులు మారుతున్న ఉన్నతమైన చదువులు చదివి పట్టాలు తీసుకొని ఉపాధి కూలీలుగా మారుతున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు గత ప్రభుత్వం సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలుచేసి నిరుద్యోగులకు శాశ్వతమైన పరిష్కారం చూపాలనీ డిమాండ్ చేశారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షులు అనిల్. మహేష్. లక్ష్మణ్. సంతోష్. రాములు నవీన్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా లో పనిచేస్తూ రిటైర్ అయిన ముగ్గురు %ూ×% లు ఖాజా మొయినుద్దీన్ , అశ్లం ఖాన్ , సద్దె బాలరాజు లను జిల్లా ఎస్పీ సోమవారం ఘనంగా సన్మానం చేశారు. నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన బిజినేపల్లి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న %ూ×% ఖాజా మొయినుద్దీన్ , %ణజ=దీ% నందు విధులు నిర్వహిస్తున్న అస్లం ఖాన్ , ఈగలపెంట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సద్దే బాలరాజు ల యొక్క రిటైర్మెంట్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీరు అందరూ 35 సంవత్సరాలు మంచి సర్వీస్ లాగానే మిగతా జీవితాన్ని కూడా ఆనందంగా ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని గుళ్ళు గోపురాలు అన్ని చూడాలని , ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మిగితా లైఫ్ నీ ఎంజాయ్ చేస్తూ గడపాలని అన్నారు ప్రతి గవర్నమెంట్ ఉద్యోగికి రిటైర్మెంట్ అనేది తప్పదని చెప్పారు , ఈ కార్యక్రమంలో జిల్లా %ూణఱూ% సిహెచ్ రామేశ్వర్, డిఎస్పి సత్యనారాయణ , %ూ% కృష్ణయ్య,ఎస్పీ %జజ% బాలరాజు , నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్ఐ గుణ వర్ధన్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం సరికాదు

### - రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షుడు బండారి శ్రీనివాసులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం సరికాదని, చిన్న, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని కల్వకుర్తి రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు బండారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం శ్రీనివాసులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ప్రవేశపెట్టడం, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడంతో రియల్ ఎస్టేట్ రంగం భారీగా దెబ్బతిందని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఎత్తివేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదని పేర్కొన్నారు, ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం నష్టాల్లో ఉందని మళ్లీ భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ల చార్జీలు పెంచితే ప్లాట్లు కొనేవారు కూడా కరువైపోతారని ఆవేదన వ్యక్తం చేశారు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో ప్రజలపై అదనపు భారం మోపద్దని బండారి శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, హైదరాబాదు నగరంలో ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్ని చూసి రాష్ట్రం మొత్తం అలాగే ఉందని భ్రమ పడద్దని ఆయన సూచించారు, పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నైపుణ్య అభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కివినతి



**వెల్దండ :** మండల పరిధిలోని నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేయాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో. తహల్దార్ రవికుమార్. కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ మండలంలో నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని. కళాశాల ఏర్పాటుతో నిరుద్యోగ యువతీ యువకులకు అన్ని విధాల అనుకూలంగా ఉంటుందనీ. నాగర్ కర్నూల్-రంగారెడ్డి జిల్లాలకు సరిహద్దుగా. చుట్టు ప్రక్కల మండలాలకు కూడా కేంద్రంగా ఉంటుందని. ఈ ప్రాంతంలో అన్ని వర్గాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని. అనుకూలంగా ఉన్న చోటా నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేసే విధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో . పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ రామస్వామి. మాజీ మండల అధ్యక్షులు. బాలస్వామి మాజీ ఎంపీటీసీ. జంగయ్య యాదవ్. బిజెపి జిల్లా నాయకులు. శశిధర్ రెడ్డి. శ్రీశైలం. శ్రీనివాస చారి తదితరులున్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో సోమవారం నాడు 49 కళ్యాణ్ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, ఉప ఎంపీపీ తిప్పన్న, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఎమ్మార్వో సతీష్ కుమార్ , డిటి సురేష్, ఆర్ఐ శ్రీశైలం, శివరాం రెడ్డి, రవికుమార్, ఉజ్జెల్లి కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

### - ఏడిఏ సయ్యద్ చిన్న మబ్బులు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** 02.07.2024 మంగళవారం నాడు 132%ఖఎ% అలంపూర్ సబ్-స్టేషన్ నుండి వచ్చు 33%ఖఎ% అలంపూర్ క్రాస్ రోడ్డు మరియు 33%ఖఎ% ఉండవెల్లి ఫీడర్లకు మధ్య అనుసంధానం చేసే లైను మరమ్మత్తు కొరకు అలంపూర్ చౌరస్తా 33%ఖఎ% లైనులో 33%ఖఎ-ాదీ% స్విచ్ ఏర్పాటు చేయటం జరుగుతుంది. కావున అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ కు ఉదయం 08:00 నుండి 10:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. కావున అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ పరిధి లోని అలంపూర్ చౌరస్తా, పుల్లూరు, కలుగొట్ల %డ% మిన్నిపాడు గ్రామాలకు మరియు కొన్ని %ఎ% సర్వీసులకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ పైవిషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

## జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఔత్సాహికలను ప్రోత్సహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఔత్సాహికలను ప్రోత్సహించి సత్వరమే అనుమతులు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో టి.జి. ఐపాస్ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... వనపర్తి జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరచి ఉపాధి అవకాశాలు మెరుగు పరచేందుకు చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటు కు దరఖాస్తు చేసుకునే ఔత్సాహికులకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్, టౌన్ ప్లానింగ్, పరిశ్రమల శాఖల నుండి ఇవ్వాల్సిన అనుమతులు ఇవ్వడం లో జాప్యం చేయవద్దని సూచించారు. నేటి సమావేశంలో ఇదివరకే బ్యాంకు రుణాలు పొంది వివిధ యూనిట్లు నెలకొల్పిన 13 మంది ఎస్సీ లకు రూ. 38,11,386, ఎస్టీలు 53 మందికి రూ. 193,97,704 , ఒక దివ్యాంగుడికి రూ.3,46,500 రూపాయల సబ్సిడీని కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ జిల్లా పరిశ్రమల అభివృద్ధి అధికారి యాదగిరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్ శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి : మునిసిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, హరితహార కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. వార్డ్ ఆఫీసర్లు తమ సొంత వార్డు బాధ్యతాయుతంగా పని చేయాలి అన్నారు. హరితహారం లో భాగంగా రోడ్డు మరియు దేవాలయాల పరిసర ప్రాంతాల్లో చెట్లు పెట్టినప్పుడు పూర్తి బాధ్యత అధికారులే తీసుకోవాలి అన్నారు .పని విషయంలో స్థానిక కౌన్సిలర్ బాధ్యత వహించాలి అన్నారు. వార్డ్ ఆఫీసర్స్ అందరూ బాధ్యతహితంగా ప్రవర్తించాలి అన్నారు. నూతన సి ఆర్ పి సి 2023 చట్టం ప్రకారం వాట్సాప్ మరియు ఈమెయిల్ సందేశాల ద్వారా ఎటువంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించాలి అన్నారు .చెట్ల నాటి సంరక్షించే విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. వర్షాల తాకిడి కారణంగా వార్డు ఇన్చార్జిల సమావేశం ఏర్పాటు చేసి వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే జవాబుదారీగా ఉండాలని అన్నారు. ఏ సమస్యనైనా మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. మహేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం బొగ్గు గనుల వేలం ఆపాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ను నిలిపివేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి అబ్బాస్ హాజరై మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలతో పోటీ పడాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలోనే హైదరాబాద్ కేంద్రంగా వేలం పాటలో పాల్గొని సింగరేణి కూడా వేలం పాటలో పాల్గొని ప్రైవేట్ కంపెనీలతోపాటు పోటీ పడాలనటం అన్యాయం అని అబ్బాస్ పేర్కొన్నారు, సింగరేణిలో 40 వేల మంది పర్మనెంట్ కార్మికులు, 29 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఏటా రెండు నుండి మూడు వేల కోట్ల రూపాయలు లాభాలు ఇస్తున్న సంస్థను ప్రైవేటుకు అప్పగించే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని అబ్బాస్ డిమాండ్ చేశారు, శ్రావన పల్లి బ్లాక్ తో పాటు ఇతర బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుకు ఇవ్వరాదని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ద%శీ% పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు సి , ఆంజనేయులు, ఎల్ దేశ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు బాల్ రెడ్డి, ఏపీ మల్లయ్య, నరసింహ, నిర్మల, మల్లేష్, అశోక్, శివ వర్మ, దశరథం ,పరశురాములు తదితరులు ఉన్నారు.

## పలువురు డాక్టర్లను సన్మానించిన మాజీ మంత్రి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** డాక్టర్స్ డే సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రజావైద్యశాల చేరుకొని డాక్టర్. మురళీధర్ శారద డాక్టర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ప్రత్యక్ష దైవాలుగా డాక్టర్స్ ఉంటారని, రోగులకు ఆత్మవిశ్వాసం నింపి వారి ఆరోగ్యాన్ని బాగుచేసి సమాజ సేవకు అంకితం అవుతారని అటువంటి డాక్టర్స్ కు సమాజం లో ప్రత్యేక స్థానం ఉందని ఆయన కొనియాడారు. వైద్యసేవలు అందుబాటులో లేని కాలములో ప్రజా డాక్టర్ గా నియోజకవర్గంలో విశేష సేవలు అందించిన డాక్టర్.బాలకష్టయ్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి బి.ఆర్.ఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

***- ఉద్యోగ విరమణ చేసిన ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించిన నిరంజన్ రెడ్డి***

ఉద్యోగ విరమణ చేసిన జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ యుగంధర్ రెడ్డి శ్రీదేవి దంపతులను మాజీ మంత్రి నిరంజన్‌వారిస్వగృహంలో సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, జాత్రా నాయక్, తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సయ్యద్, జమేల్, ఫజల్, నందిమల్ల రమేష్, నీలస్వామి, మురళీ సాగర్, మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రభాకర్, చిట్యాల రాము, తోట శ్రీను ఉన్నారు.

## వసతి గృహాల తరలింపు కోసం ఇచ్చిన జీవోను రద్దు చేయాలి : సిపిఎం నాయకులు రాజు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ పట్టణంలో ఉన్న కళాశాల వసతి గృహాలను ఐజా మండలానికి తరలించడానికి ఇచ్చిన జీవోను జిల్లా అధికారులు రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు మండల కార్యదర్శి నరసింహ కోరారు అల్లంపూర్ పట్టణంలోనే కాలేజీ వసతి గృహాలను యధావిధిగా కొనసాగించేందుకు అనుమతి ఇచ్చిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడే కాలేజీ వసతి గృహాలను శాశ్వతంగా కొనసాగించడానికి జీవోను విడుదల చేయాలని కోరారు. అల్లంపూర్ పట్టణంలో గర్ల్స్ బాయ్స్ కాలేజీ వసతి గృహాలు ఉన్నాయని సంబంధిత అధికారులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని పత్రిక ప్రకటన ద్వారా కరపత్రాల ద్వారా విస్తృతంగా తెలపాలని కోరారు జిల్లా ఉన్నత అధికారులు అల్లంపూర్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని కోరారు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే అమ్మాయిల కాలేజీ హాస్టల్ లో ఎక్కువ మొత్తంలో విద్యార్థులు చేరడానికి అవకాశం ఉంటుందని లక్షల రూపాయలు పెట్టి చదువుకునే అవకాశం నిరుపేద కుటుంబాలకు ఉండదని అన్నారు భవిష్యత్తులో మళ్లీ కాలేజీ వసతి గృహాలను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తే విద్యార్థులను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఇక్కడి విద్యార్థుల చదువును ప్రజల కోరికను దృష్టిలో పెట్టుకొని ఇక్కడే కొనసాగించడానికి అనుమతులు ఇచ్చిన జిల్లా యంత్రాంగానికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డు దోమలపెంట సమీపంలో ట్రిప్పర్ బోల్తా



**అమ్రాబాద్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి దోమలపెంట సమీపంలోని ఘాట్ రోడ్డుపై మున్ననూరునుండి ఈగలపెంటకు కంకర్ లోడుతో వెళ్తున్న ట్రిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఖాదర్, క్లీనర్ హరీష్‌లులో యలో పడిబలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ప్రైవేటు వాహనం ద్వారా సున్నిపెంట ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. క్షతగాత్రులు ఇద్దరు అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందినవారు.

## ఘనంగా అంతర్జాతీయ డాక్టర్స్ డే



**చారకొండ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మండల వైద్య అధికారిని మంజు భార్గవికి గ్రామీణ వైద్యులు శాలువతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా గ్రామీణ వైద్యులకు వీరబోమ్మ శ్రీనివాసులు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శాలులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు హరినాథ్ రాజు, చిలువేరు శ్రీనివాసులు, చిలువేరు సత్యం, బచ్చనమోని పెద్దయ్య, గోలి రాంబాబు, ఎద్దుల ప్రతాప్ గౌడ్, శ్రీనివాసులు, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కరుణాకర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పానుగంటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు విడియాల శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాచమళ్ల చంద్రశేఖర్, తోటరాజు, చిత్తనూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన మట్టి ఇళ్ళు నల్గురు మృతి







**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** మండలంలోని వనపట్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మట్టి ఇల్లు కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు వివరాల్లోకెళ్తే వనపట్ల గ్రామంలో గొడుగు భాస్కర్ అతని భార్య పద్మ ముగ్గురు పిల్లలు ఇంట్లో రాత్రి నిద్రిస్తుండగా అర్ధరాత్రి కురిసిన వర్షానికి అకస్మాత్తుగా ఇల్లు కూలి బాస్కర్ బార్య పద్మ, కూతుళ్ళు తేజస్వి ని,వసంత, కుమారుడు రిత్విక్ లు అక్కడిక్కడే మరణించారు బాస్కర్ గాయాలతో బయటపడి జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ న్నాడు ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అప్పగిస్తున్న ఎస్సై రాజశేఖర్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన నూనె వెంకటయ్య తో పాటు తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఎదిరి మల్లేష్ తో పాటు దిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్యలు గత ఏప్రిల్‌లో జరిగిన మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో చారకొండలో జరిగే సంతలో తమ సెల్ఫోన్లను పోగొట్టుకున్నారు. దీంతో బాధితులు చారకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైబర్ వారియర్ అంజి నాయక్ వారి సెల్ ఫోన్ నెంబర్లను ట్రస్ చేసి పోన్లను రికవరి చేశారు. రికవరి చేసిన ఫోన్లను సోమవారం ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో బాధితులకు ఫోన్లను అప్పగించారు. సైబర్ క్రైమ్ వారియర్ అంజి నాయక్, హెడ్ కానిస్టేబుల్ తిరుమలరావు కానిస్టేబుల్ హరిలాల్ నాయక్, అరుణాచలం ,జంగయ్య, రవి ఉన్నారు.

## జగిత్యాల జిల్లా అదునపు కలెక్టర్‌గా ధన్వాడ యువకుడు : హర్షం వ్యక్తం చూసిన స్నేహితులు, గ్రామస్తులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రానికి చెందిన రఘువరన్ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్గా స్థానిక సంస్థల అదునపు డిప్యూటీ సీఈఓ రఘువరన్ ని నియమించినందుకు రఘువరన్ మిత్రలు మరియు గ్రామ ప్రజలు హర్షం వెక్తం చేసారు.

# ప్రయివేట్ పాఠశాలల్లో సీఎం ఆదేశాలు అమలు కావడం లేదు

### - నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మాస్టర్ మైండ్ స్కూల్ ను సీజ్ చేయాలి

### - బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలలో సీఎం ఆదేశాలు అమలు కావడం లేదని బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అన్నారు సోమవారంబహుజన విద్యార్థి సమాఖ్య( బిఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో బిజీనాపల్లి పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మాస్టర్ మైండ్ స్కూల్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ మైండ్ స్కూల్ లో సీఎం ఆదేశాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు అమ్ముతున్న పుస్తకాలు లభ్యమయ్యాయి. అక్కడి నుండే మండల విద్యాశాఖాధికారి కిఫోన్ చేసి సమాచారం ఇవ్వడం జరిగింది. విద్యా శాఖాధికారి నేను ఎంఎల్‌ఏ పర్యటనలో ఉన్నాను. నాకు ఫోటోస్, వీడియోస్ పంపండి చర్యలు తీసుకుంటాను అనీ చెప్పినట్లు తెలిపారు. అట్లాగే 1 నుండి 10 వ తరగతి వరకూ నడుస్తున్న పాఠశాలకు మినిమం 2 ఎకరాల స్థలం ఉండాలని, కానీ %వీమీ% స్కూల్ కు అలా లేదని అన్నారు. రోడ్డు ముందు భాగంలో షాప్ లు, 2వ అంతస్తు లో ఓనర్ల నివాసాలు ఉన్నప్పటికీ యదేచ్చగా ఇలాంటి బిల్డింగ్ లో పాఠశాల నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. అసలు ఇ పాఠశాల తనిఖీ చేసే అధికారులు పర్మిషన్స్ ఇచ్చారా అని దుయ్యబట్టారు. నిబంధనలు విరుద్ధంగా అపెక్స్ అనే ప్రయివేట్ పబ్లికేషన్ కి చెందిన పాఠ్య పుస్తకాలు అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. %ళాజు% మరియు డ్రైవర్ ఓకె వ్యక్తి ఉన్నారని అన్నారు. ఇంతకు అసలు ఆ వ్యక్తి %ళాజు% ఆ, డ్రైవర్ ఆ స్పష్టం చేయాలనీ కోరారు. ఫీట్నెస్ లేకుండా, డ్రైవర్, క్లీనర్లు లేకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ ఇది సమంజసమేనా అనీ ప్రశ్నించారు. జీవో నెంబర్ 1 ప్రకారం పేరెంట్స్ కమిటీ ఉండాలని, యాజమాన్యం మరియు పేరెంట్స్ కలిసి ఫీజులు నిర్ణయించాలని కానీ ఏ ప్రయివేట్ పాఠశాలలో అలా జరగడం లేదని, ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం అనీ పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా %ుజు% క్వాలిఫై ఐనా టీచర్లు మాత్రమే ప్రయివేటు పాఠశాలల్లో పాఠాలు బోధించాలనే నిబంధన ఉన్న, %వీమీ% స్కూల్ లో అమలు కావడం లేదని తీవ్రంగా విమర్శించారు. %వీమీ% స్కూల్ లో విద్యాహక్కు చట్టం – 2009 అమలు జాడే లేదనీ గర్హించారు. అట్లాగే స్కూల్ తనిఖీ సమయంలో విద్యార్థి నాయకులతో, నమస్తే తెలంగాణ విలేఖరితో పాఠశాల ఇంచార్జ్ దురుసుగా ప్రవర్తించాడు అనీ తెలిపారు. ఇలా ఏ ఒక్క ప్రభుత్వ నిబంధన %వీమీ% స్కూల్ లో అమలు కావడం లేదని, అందుకే ఆ స్కూల్ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం మండల విద్యా శాఖాధికారి గారి కార్యాలయంలో కంప్లయింట్ పత్రాన్ని అందజేశారు. స్కూల్ సీజ్ చేయకపోతే, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షులు పరుశరామ్, బిజీనాపల్లి మండల అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, బిఎస్ఎఫ్ నాయకులు శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను సీజ్ చేయండి - ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో స్కూల్ బస్ ల ఫిట్నెస్ పై రవాణా శాఖ అధికారులు దృష్టి సాదించాలని ఆర్టీవో ఆఫీస్ లో జిల్లా రవాణా శాఖ అధికారి మానస కు సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ... ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నారని తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులను తరలించే బస్సుల సామర్థ్యం పక్కాగా ఉండేలా చూడాలని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయడంతో పాటు విద్యా సంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అనుభవం, ఆరోగ్యంగా ఉండేవారిని తీసుకోవాలని, విద్యార్థుల భద్రత, రక్షణ ను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు, స్కూల్ బస్సులను ఫిట్నెస్ గా ఉండే బస్సులోనే నడపాలని అన్నారు. స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ తో పాటు ఇన్సూరెన్స్,పర్మిట్ డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్,ఫైర్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సీట్లకు మించి విద్యార్థులు ఎక్కువగా ఉండకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీట్ల పరిమితికి కాకుండా విద్యార్థులను తరలిస్తే ప్రైవేటు స్కూల్ బస్సులను నిలిపివేసి అక్కడికక్కడే రోడ్లపై ఆందోళనలు నిర్వహిస్తామని ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ నేతలు హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం పూర్తి సహకారం : జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్



**లింగాల :** రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందజేస్తున్నదని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. రైతు భరోసా రైతుల భాగస్వామ్యం పై ప్రత్యేక మహాజన సభ సోమవారం లింగాలలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ పథకం పటిష్టంగా అమలు చేయడానికి ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను సేకరణ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రైతు భరోసా పథకం పై రైతులు తమ తమ అభిప్రాయాలను నేరుగా వ్యక్తపరచాలని కోరారు. రైతుల నుంచి స్వీకరించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల రైతులకు అభిప్రాయ సేకరణ పత్రాలను అందించి వారి అభిప్రాయాలను సేకరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలను పాటించి రైతులు సాగు చేయాలని సూచించారు. సహకార సంఘాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంబుల హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటగిరి, ఎంపీపీ కే లింగమ్మ, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి, వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్ కాల్వ పెండింగ్ పనులను పూర్తి చేయాలి- కలెక్టర్

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** జిల్లాలోని పేరే ఎన్నికన్నా ప్రాజెక్టు కోయిల్ సాగర్ ప్రాజెక్టు కాలువ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే ప్రాజెక్టు మరమ్మత్తులు ఏమున్నా వెంటనే చేపట్టాలని ప్రాజెక్టు అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ. తెలిపారు. అనంతరం దేవరకద్ర మండలంలోని ఉన్నటువంటి. ప్రభుత్వ కార్యాలయాలు తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాస్ రావులతో. డాక్టర్ శరత్ చంద్ర వివిధ అధికారులతో. మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై వస్తే వెంటనే పరిష్కరించలని సూచించారు. అనంతరం భూ సమస్యలపై ఆరా తీశారు. రైతులకు భూ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావుకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులతో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ చంద్రకు సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు. సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సేవలు వెల్లకట్టలేనివి

### - నేరటి నర్సింహా నాయుడు మత్స్య సహకార సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** కొత్తకోట దయాకర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చేసిన సేవలు మరవలేవని, నియోజకవర్గం అభివృద్ధిలోదయాకర్ రెడ్డి పాత్ర చాలా ఉందని మత్స్య సహకార సంఘ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా నాయుడు అన్నారు. దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ధన్వాడ బస్టాండు నందు చిత్రపటంకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. నర్సింలు నాయుడు, అలుగు మీది భాస్కర్, యూసఫ్ ఖాన్,మంగలి శంకర్, మూలింటి రామచంద్రయ్య ముదిరాజ్ పాల్గొనారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



**పదర. మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలోని నాలుగవ అంగన్వాడి సెంటర్లో సోమవారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసం పై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడీలో అందించే అదనపు ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె సూచించారు, ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, తీసుకున్నట్లయితే రక్తహీనతనుండి బయటపడి తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, అంగన్వాడి టీచర్లు లలితమ్మ, పార్వతమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో సీతక్క పర్యటన

**అమ్రాబాద్, మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలంతో పాటు నియోజకవర్గంలో నేడు రాష్ట్ర పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క పర్యటించనుంది. ఉదయం 10 గం. లకు మన్ననూర్ వద్ద టిఫిన్ ముగించుకుని తెలుగుపల్లీ వద్ద నూతనంగా నిర్మించిన కేజీబీవీ స్కూల్ ను ప్రారంభోత్సవం, ఎల్మపల్లి గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్, అమ్రాబాద్ నందు డిగ్రీ, జూనియర్ కాలేజి కాంపౌండ్ వాల్ శంకుస్థాపన రాయలగండి ఆలయ అభివృద్ధి పై పరిశీలన, తదితర కార్యక్రమాలతో పాటు అచ్చంపేట పట్టణంలో మహిళా స్వశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ నిర్వహించనున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు పాల్గొననున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కుమ్మరి గేరి 4 వ వార్డుకు చెందిన గుణ గంటి సాయమ్మ సోమవారం మరణిం చింది. ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, గుణగంటి తిరుపతయ్య, నాగయ్యలు కలిసి గుణ గంటి సాయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామంలోని లిటిల్ స్టార్ స్కూల్ లో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుంచి రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి ఎంబీబీఎస్ తీలేరు గ్రామంలో ఎం.శ్రీహరి ఆర్ఎంపీ డాక్టర్ ను పాఠశాల కు పిలిచి విద్యార్థుల చేత శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.రామచందర్ గౌడ్ మాట్లాడుతూ మరికల్ పట్టణంలో గత 50 సంవత్సరాల నుంచి సుధాకర్ రెడ్డి డాక్టర్ రోగులకు సేవలు చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి మంచి డాక్టర్ గా గుర్తింపు పొందారని, అలాగే తీలేరు గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో గ్రామంలో ఉండే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏం శ్రీహరి ఆర్ఎంపీ డాక్టర్ రోగులకు సేవలు అందించడం జరుగుతుందని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ కే.రామచందర్ గౌడ్, ఉపాధ్యాయులు లక్ష్మి, జ్యోతి, అనూష, ఉమా, శారద, మహిత, ఆల్కన్ రాయ్, అలెన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉంటా : కలెక్టర్ సంతోష్

**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని జిల్లా కలెక్టర్ సంతోష్ వెల్లడించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన సందర్భంగా నాగర్ కర్నూల్ ప్రెస్ క్లబ్ ( నాగర్ కర్నూల్ జర్నలిస్టు సంఘం) ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా కలెక్టరుకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజయ్, సీనియర్ జర్నలిస్టులు కిషోర్, మహమ్మద్ దర్వేష్, కొండకింది మాధవ రెడ్డి, ఎం.డి.నజీర్ అహ్మద్, ఎండి దస్తగిరి, రాంబాబు, ఎస్ఎస్ బాబు, శివ, శ్యామ్, దశరథం, భరత్, విజయభాస్కర్, సహదేవుడు, వెంకట్ రెడ్డి, ప్రసాద్, నేతాజి గౌడ్, కేశవ్, జయన్న, సైదులు, సురేష్ వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి




**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీయస్ ఆదేశాల మేరకు విద్యార్థినులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షి టీమ్ పోలీసులు తెలిపారు. సోమవారం మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.యస్ పాఠశాలలో విద్యార్థులతో షీ టీం పోలీసులు బాలరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాల పైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. సామాజిక రుగ్మతులైన అంటరానితనం, బాల్యవివాహాలు తదితర అంశాల పై కూడా అవగాహన కలిగి ఉండాలని వినయంతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఆ దిశగా విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా వేదింపులకు గురి అయినా, ఈవ్ టీజింగ్ చేసినా, ర్యాగింగ్ చేసిన అత్యవసర సమయంలో షి టీమ్ నెంబర్ 87126 70398 సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షిటీమ్ పోలీసులు బాలరాజు, సమిన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి : సిపిఎం జిల్లా నాయకులు ఈదన్న



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ మండలం లింగనవాయి గ్రామపంచాయతీ పరిధి లోని ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు పూర్తిస్థాయిలో రాకపోవడంతో కాలనీవాసుల తో కలిసి సిపిఎం పార్టీ నాయకులు టి నరసింహులు అధ్యక్షతన ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇక్కడ దాదాపు కుటుంబాల కు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను మాత్రం పరిష్కారం చేయలేదు . ఇప్పటివరకు ఇద్దరు సెక్రటరీలు మారిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. దీనివల్ల కాలనీవాసులు అనేక సమస్యలకు గురవుతున్నారని తాగడానికి నీళ్లు రావడంలేదని ఆవేదన పడుతున్నారు పక్క వీధిలోకి వెళితే నీరు అందడం లేదని ఇట్టి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.కాలనీవాసులు పద్మమ్మ మహేశ్వరి సుల్తాన్ బి పార్వతమ్మ లక్ష్మీదేవి మద్దిలేటి రాముడు సునీత ఉన్నారు.

## నీట్ పరీక్షను, ఎన్టీఏను వెంటనే రద్దు చెయ్యాలి - వెంకట్‌ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వెంకట్ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని, ఎన్టిఏను రద్దు చేయాలని నిరసిస్తూ, ఐజ పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తా లో విద్యార్థులతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నీట్ పరీక్ష సమస్యపై దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్యపు వైఖరిని, నీట్ విద్యార్థుల సమస్యలపై బీజేపీ నేతలకు విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం నశించాలని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ హయాంలోనే టెస్టింగ్ ఏజెన్సీ లు పరీక్ష నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారని, వాటి మూలంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నఅర్థకం లో పడ్డాయన్నారు. నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అలంపూర్ అధ్యక్షులు ప్రకాష్ యోనా, చారి, నవాజ్. ఎన్ఎస్‌యుఐ వడ్డేపల్లి అధ్యక్షులు, సూర్య చంద్ర యూత్ కాంగ్రెస్ ఐజా అధ్యక్షులు, నరేష్ వైస్ ప్రసిడెంట్, విజయ్, రహీమ్, రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

## పాదయాత్ర చేస్తున్న కృష్ణ సాగర్‌ను సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న కృష్ణ సాగర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం సన్మానించారు. అనంతరం కృష్ణసాగర్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా మొక్క నాటారు. వాతావరణ కాలుష్య నివారణకు సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు పారద్రోలాలని, జంతువులను ప్రేమించాలని అలంపూర్ నుండి హైదారాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్న చీర్ల కృష్ణ సాగర్ ను కొత్తూరు దగ్గర మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. కృష్ణ సాగర్ పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆయన కోరారు.

## ప్రజాభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం - జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రైతుబంధు రైతు భరోసాలపై ప్రజాభిప్రాయం సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని రైతు వేదికలో గోపాలపేట రేవల్లి మండల రైతుల తో రైతుబంధు రైతు భరోసా పై ప్రజాభిప్రాయం సేకరణ ప్రత్యేక సమావేశము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఎక్కువ భూమి విస్తరణ గల రైతులకు ప్రభుత్వ భూములకు ఇళ్ల స్థలాలకు గుట్టలకు మొదలగు వాటికి రైతు భరోసా ఇవ్వరాదని కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతుల కోరారు ముఖ్యంగా ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతుబంధు రైతు భరోసా పథకాలను అమలు చేయాలని అభిప్రాయపడ్డారు మరి కొంత మంది రైతులు 10 ఎకరాల వారికి ఉన్న సాగుచేసే విస్తీర్ణానికి మాత్రమే అమలు చేయాలని తెలిపారు రైతుల యొక్క అభిప్రాయాలను సొసైటీ సిబ్బంది మినిట్స్‌లో నమోదు చేశారు జిల్లా సహకార సంఘం కార్యాలయం సీనియర్ ఇన్స్పెక్టర్‌కురుమూర్తి మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ సీఈఓ రామ్మోహన్ ఉమ్మడి మండలాల డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమ దిక్సూచి కొరటాల



**పాలమూరు మేజర్ న్యూస్:** కమ్యూనిస్టు ఉద్యమ దిక్సూచి కొరటాల సత్యనారాయణ అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. సిపిఎం అగ్రనేత పూర్వ రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శి ,మాజీ పొలిటి బ్యూరో సభ్యులు కొరటాల సత్యనారాయణ 18వ వర్ధంతి సభను సిపిఎం జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో 1923 సెప్టెంబర్ 24వ తేదీన జన్మించారని,విద్యార్థి దశలోనే వామపక్ష విద్యార్థి ఉద్యమాల్లో పనిచేస్తూ అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని వివరించారు. రేపల్లె నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అయన ,నిరంతరం ప్రజాస్వామ్య సమస్యలే ఏజెండగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలవెల్లి కురుమూర్తి, నాయకులు వరదగాలన్న, గోనెల రాములు ,దీప్లా నాయక్ ,తెలుగు సత్తయ్య, హనుమంతు, ఖాదరయ్య ,సురేష్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధికారులను అభినందించిన ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌గా భాధ్యతలు నిర్వహిస్తూ ఎ ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన పరంధాములు, మహేష్, అవులయ్య లను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కొత్తగా పదోన్నతి పొందిన అధికారులు తప్పనిసరిగా కుటుంబ విలువలను కాపాడుకోవాలని, ముఖ్యమైన కేసులను ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ (ఐవో)గా స్వీకరించడానికి వారు ఇప్పుడు అర్హత కలిగి ఉన్నారని తెలుసుకోవాలని, దీని కోసం వారు అంకితభావంతో , చిత్తశుద్ధితో పని చేయాలని ఎస్పీ అన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ :** మండల పరిధిలోని కోట్ర గ్రామంలో లోని ప్రభుత్వ పాఠశాలలో. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోనుగోటి రవీందర్రావు .జన్మదినం సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. జెడ్పి వైస్ చైర్మన్ బాలాసింగ్. లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినీలకు నోటు పుస్తకాలు. విద్య పరికరాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను విద్యార్థులతో పాటు చేసుకోవడం అభినందనీయమని. వృధా ఖర్చులు కాకుండా విద్యార్థులకు. విద్యా సామాగ్రిని అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం రవీందర్రావు ను శాలువాలు కప్పి కేక్ కట్ చేసి. తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్. వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. సంజీవ్ యాదవ్. జియగూడ కమేల సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్. యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్. కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి. రామచంద్రారెడ్డి. శంకర్ నాయక్. పోలే రాజు. రామస్వామి. రవి యాదవ్. కృష్ణ. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సదరన్ క్యాంపులు ప్రారంభం

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో శారీరక వికలత్వం కలిగిన వారి కోసం బుధవారం,శుక్రవారం సదరం శిభిరాలు ప్రభుత్వ ఆసుపత్రి నారాయణపేట నందు వినికిడి లోపం మెంటల్ రిటార్డేషన్ వైకల్యం సంబంధించిన వ్యాధుల వారికి ప్రతి మంగళ వారం రోజున మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ధవఖానా లో సదరం శిబిరాలు 05/07/2024 నుండి 31/07/2024 వరకు నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు మీ దగ్గర ఉన్న మీ సేవ సెంటర్ లో కొత్త వారు అయితే ఆదర్ కార్డ్ తో రిజిష్టేశన్ చేసుకోవలెను ఇంతకు ముందే రిజిష్టున్ అయిన వారికి ఫోన్ కు ఏ తేదీ నందు హాజరు కావాలి అని మెసేజ్ వస్తుంది. కాబట్టి ఆ తేదీ ప్రకారం సదరం శిబిరాలనికి హాజరు కావలెను, రేనువల్ వారు అయితే ఆధర్ కార్డు తో పాటు సదరం సర్టిఫికేట్ తీసుకొని 03.07.2024 రోజున స్లాట్ బుకింగ్ చేసుకొనగలరని తెలియజేశారు.

## వెబ్ ఆప్షన్‌లో ఉపాధ్యాయుల తప్పుడు సమాచారం

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులలో స్పౌజ్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న జడ్చర్ల మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు తప్పుడు వెబ్ ఆప్షన్ నమోదు చేసుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గుర్తించారు. తప్పుడు వెబ్ ఆప్షన్స్ ఇచ్చి ఉపాధ్యాయులతో బదిలీల్లో మిగతా ఉపాధ్యాయులకు నష్టం వాటిలోతున్న సంగతి జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించాలని ఉపాధ్యాయులు డి ఈఓ ను కోరారు. వీరిపైన విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## మృతులకు 4 లక్షల నష్టపరిహారం : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలం పరిధిలోని వనపట్లలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి ఇంటి పైకప్పు కూలి ఒకే కుటుంబానికి చెందిన తల్లి, పిల్లలు నలుగురు మృతి చెందగా, నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యజమాని భాస్కర్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరామర్శించారు. భాస్కర్‌ను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భాస్కర్ ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపట్ల గ్రామానికి చెందిన భాస్కర్ భార్య గొడుగు పద్మ (26), ఇద్దరు కూతుళ్లు తేజస్విని(6) ఆదివారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలీ అక్కడికి అక్కడే మృతిచెందారని, కుటుంబ యజమాని భాస్కర్‌కు గాయాలతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పరంగా మృతులకు 4 లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భాస్కర్‌కు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో మరమ్మతుల కావలసిన వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఇతర వైద్యులు, ఆర్డీవో, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి







**మక్తల్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. సోమవారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మఖ్తల్ మండలంలో అరవైతొమ్మిది చె క్కులు, మాగనూరు మండలంలో నలభై తొమ్మిది చెక్కులు, క్రిష్ణ మండలంలో ఇరవై ఆరు చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామని, రైతు రుణమాఫీ త్వరలో ప్రారంభం కానుందని, కళ్యాణ లక్ష్మీ పథకంపై ఇచ్చిన హామీకి గైడ్ లైన్స్ రూపొందుతున్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంపై ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంతకు ముందు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న యస్.సి బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు. డ్రైనేజీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజ్, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, గడ్డంపల్లి హనుమంతు, గోలపల్లి శంకరమ్మ, చందాపూర్ నర్సిములు, శంషుద్దీన్,కావలి తాయప్ప, కావలి రాజేందర్, నాగరాజ్ , వాకిటి హన్మంతు, రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, సత్యారం రవి, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ పెట్రోల్ బాటిల్ తో మహిళ హల్ చల్

### - తాసిల్దార్ కార్యాలయం వద్ద తీవ్ర కలకలం





**లింగాల, మేజర్ న్యూస్:** ఏళ్ళ తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయం చేయడం లేదని ఆరోపిస్తూ ఓ మహిళ పెట్రోల్ ఉన్న బాటిల్ చేతపట్టుకుని చేసిన హల్ చల్ తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం తీవ్ర కలకలం రేపింది. వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన లింగాలకు చెందిన బాధిత మహిళ గాలేటి జయమ్మ మాట్లాడుతూ సర్వేనెంబర్ 770లో గల 1.30 గుంటల తన భూమిని అక్రమంగా వేరే వారి పేరు మీద అధికారులు పట్టా చేశారని ఆరోపించారు. తనకు న్యాయం జరిపించాలని కోరుతూ గత పది ఏళ్లుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తగిన రుజువులతో తిరుగుతున్న అధికారులు స్పందించడం లేదని వాపోయారు. తనకు జీవనాధారమైన ఈ భూమి లేకపోతే తనకు బతికే లేదని రోదిస్తూ నిండుగా ఉన్న పెట్రోల్ బాటిల్ తో వంటిపై పోసుకుంటానని బెదిరిస్తూ కార్యాలయం ముందు చాలాసేపు హల్ చల్ చేస్తూ నిరసన తెలిపింది. కార్యాలయం వద్ద ఉన్న మహిళలు, రైతులు ఆమెను ఎంతసేపు సముదాయించిన వినిపించుకోకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. పరిస్థితి తెలుసుకొని కార్యాలయం వెలుపలికి వచ్చిన నాయబ్ తాసిల్దార్ పట్టభి పరిస్థితులు విషమించకుండా చర్యలు చేపడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వచ్చి న్యాయం జరిపిస్తామని ఆమె వద్ద ఉన్న పత్రాలను తీసుకొని హామీ ఇవ్వడంతో ఆమె శాంతించింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైతుల సమస్యలను సత్వారమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## సమన్వయంతో పని చేస్తేనే గ్రామాభివృద్ధి

### - సర్వ సభ సమావేశంలో ఎమ్మెల్యే






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ, అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమైందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గట్టు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం, పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను 5వ సంవత్సరం పదవి పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు టాక్టర్ ను కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించాలని అని తెలిపారు. 70 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో కెసిఆర్ పాలనలో సాధ్యం కావడం జరిగిందన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ... ప్రజలు నమ్మకం ఉంచి నాకు ఎంపీటీసీగా గెలిపించి ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీగా ఎన్నిక అయినప్పటి నుండి మండల అభివృద్ధికి ప్రతి గ్రామంలోని అభివృద్ధికి నా వంతుగా ప్రభుత్వం, ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. జెడ్పిటిసి సభ్యురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలు గట్టు మండల ప్రజలు నన్ను జడ్పిటిసిగా ఎన్నుకోవడం జరిగిందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మండలంలో జెడ్పిటిసిగా ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే సహకారంతో గెలుపొందడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, గట్టు మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు గద్వాల తిమ్మప్ప అలీ, బజారి, రాము అంగడి బసవరాజ్, గోవిందు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్,
మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757